మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

మంత్రి మెప్పు కోసమే కాంగ్రెస్ నాయకుల ఆరాటం

- దళిత ఎంపీకి కావాలనే అవమానం చేశారు
- సమావేశంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి శ్రీనివాస్

కాటారం, మే 24 : మంత్రి శ్రీధర్‌బాబు వద్ద మెప్పు పొందడానికి కాటారం సబ్‌డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలనే దళిత ఎంపీని అవమానించారని, పుట్ట మధును విమర్శిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ మండలాధ్యక్షుడు రామిళ్ల కిరణ్, నాయకుడు జక్కు శ్రావణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలను సందర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అక్కడ ఏర్పాట్లపై ప్రశ్నించడంతోపాటు ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలపై నిలదీయడంతో కొద్ది సేపటికే అన్నదానం కార్యక్రమం ప్రారంభించారన్నారు. పుష్కరాలు ప్రారంభమై చివరి మూడు రోజులు ఉన్నప్పుడే అన్నదానం గుర్తుకు వచ్చిందా..? అని ప్రశ్నించారు. పుష్కరాల పనులను కాంట్రాక్ట్‌ల పేరుతో కార్యకర్తలకు దోచిపెట్టడానికి ఏర్పాట్లు చేసినట్లుగా ఉందన్నారు. నియోజకవర్గంలో దళిత ఎంపీకి అవమానం జరిగితే కాంగ్రెస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో దళిత ఎంపీ గడ్డం వంశీకృష్ణకు జరిగిన అవమానంపై పార్టీ నాయకుడు పుట్ట మధు ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కాళేశ్వరం వచ్చిన సీఎం నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్ల నిధులు ప్రకటిస్తారని ఆశపడిన ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులు కనీస వసతులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆరోపించారు. దేవస్థానం చుట్టూ ప్రైవేట్ కాంగ్రెస్ సైన్యాన్ని పెట్టుకొని దేవాదాయశాఖకు వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపించారు. పుష్కరాలకు వచ్చే భక్తుల నుంచి దౌర్జన్యంగా టోల్ వసూలు చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కొండగొర్ల వెంకటస్వామి, నరివెద్ది శ్రీనివాస్, కొండపర్తి రవి పాల్గొన్నారు.


తోకల యశోదమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

కృష్ణ కాలనీ, మే 24 : భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూరుపల్లికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు తోకల విజేందర్‌రెడ్డి మాతృమూర్తి తోకల యశోద, భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మేకల అశోక్ తండ్రి సమ్మయ్య, వేల్పుల దేవేందర్, అదేవిధంగా కొంపల్లి గ్రామానికి చెందిన మూళ్ల సంపత్‌గౌడ్ మాతృమూర్తి వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి శనివారం మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, భూపాలపల్లి మాజీ ఎంపీపీ కళ్లెపు రఘుపతిరావు, మండల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మండల రవీందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, పట్టణ, నాయకులు పాల్గొన్నారు.

పెద్దగొల్లగూడెంలో వికసించిన మే పుష్పం

వాజేడు, మే 24 : మండలంలోని పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జెజ్జరి మేనక, సత్యనారాయణ ఇంటి వద్ద సీజనల్ పుష్పం (లిల్లిపువ్వు) మే పుష్పం శనివారం వికసించింది. సంవత్సరంలో మే మాసంలో మాత్రమే కనిపించే ఈ పుష్పాన్ని చూసేందుకు గ్రామస్తులు తరలివస్తున్నారని సత్యనారాయణ తెలిపారు.

ఆకట్టుకుంటున్న మే పుష్పం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
jobs Apply Now!
★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

WANTED FEMALE TELECALLERS
jobs Apply Now!
★Urgent Requirement for Female Tele-Callers in Corporate DSA Office Salary+Incentives etc., Job Location: Hanamkonda. Cont: +91 8886426539.
NTW-7713

WANTED
★ఎలాంటి విద్యార్హత లేకున్నా ఫర్వాలేదు. మంచి వాక్చాతుర్యం కలిగినవారు మా సంస్థలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం. 7981217883.
NT-325336

FINANCE
★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వరదలపై అప్రమత్తంగా ఉండాలి

- సివిల్ సప్లయ్ డీఎం రాంపతి
- అధికారులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న సివిల్ సప్లయ్ డీఎం, ప్రత్యేకాధికారి రాంపతి

ఏటూరునాగారం, మే 24 : రానున్న వర్షాకాలంలో వరదలు సంభవించినపుడు అధికారులు అప్రమత్తంగా హెడ్ క్వార్టర్లలో ఉండి పని చేయాలని మండల ప్రత్యేకాధికారి, సివిల్ సప్లయ్ డీఎం రాంపతి, ఎంపీడీవో రాజ్యలక్ష్మి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ శాఖల అధికారులతో వరద నియంత్రణపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని, ప్రతి ఉద్యోగి కమ్యూనికేషన్‌లో ఉండాలని సూచించారు. గ్రామస్థాయిలో వరదలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వాట్సప్ గ్రూపులు గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసుకుని సమాచారంపై వెంటనే స్పందించాలన్నారు. వర్షాలు బాగా ఉన్నందున ముందుగానే గ్రామ పంచాయతీ స్థాయిలో బాధితులను షిఫ్టు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పునరావాస కేంద్రాలకు పంపించడం చేయాలన్నారు. గర్భిణులను ముందస్తుగానే వైద్యశాలకు తరలించాలన్నారు. పాఠశాల భవనాలు ఎలా ఉన్నాయో పరిశీలించాలన్నారు. ఎక్కడైనా రోడ్లు రిపేరు ఉంటే చేయించాలన్నారు. చెరువులను సందర్శించి 70శాతం నీరు చేరగానే వాటి స్థితి గతులపై నివేదికలు అందించాలని సూచించారు. కాగా, కొండాయి వద్ద ఉండేందుకు షెల్టర్ కల్పించాలని అగ్నిమాపక సిబ్బంది కోరారు. నందమూరి నగర్, ఎక్కెల అంగన్‌వాడీ భవనాల్లో సమస్యలు ఉన్నట్లు సీడీపీవో ప్రేమలత వివరించారు. సమావేశంలో నీటిపారుదలశాఖ ఏఈఈ రాజమొగిళి, ఎస్సై తాజుద్దీన్, సీడీపీవో హేమలత, సూపర్‌వైజర్ శ్రీవిద్య, వసంత, ఫైర్ స్టేషన్ ఆఫీసర్ సత్తయ్య, బీటు ఆఫీసర్ దయానంద్, వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, లక్ష్మీనారాయణ, జ్యోతి, రమాదేవి, విద్యావతి, వినోద్, రంజిత్‌కుమార్, కృష్ణారావు పాల్గొన్నారు.

గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం(నూగూరు) : గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి అప్పల నాయకుడు అన్నారు. శనివారం ఆయన వరదలపై మండల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, మండల అధికారులు పాల్గొన్నారు.

గణపురం ఎక్స్‌రోడ్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

బస్సులురావు... గమ్యానికి చేరరు

- పుష్కర భక్తులకు తప్పని రవాణా తిప్పలు
- గంటలకొద్దీ బస్సుల కోసం వేచి చూస్తున్న ప్రయాణికులు

కృష్ణ కాలనీ/గణపురం, మే 24 : కాళేశ్వరం భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. పుష్కర స్నానానికి వెళ్లేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. సమయానికి బస్సులు రాక, వచ్చినా బస్సులో చోటు లేక ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి వేచి ఉంటున్నారు. చేసేదేమీలేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో, గణపురం ఎక్స్ రోడ్ వద్ద ప్రయాణికులు ఉదయం నుంచి ఆర్టీసీ బస్సుల కోసం గంటల తరబడి వేచి చూసినా మధ్యాహ్నం వరకు సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించారు. కొందరు ఇంటిముఖం పట్టారు. పుష్కరాలకు భక్తులు సులభంగా వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం మరింత మెరుగుపరచామని కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు గొప్పగా ప్రచారం చేశారేకానీ ఆచరణలో అది ఉత్తి మాటే అని తేలిందని ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య శిబిరం

వెంకటాపూర్, మే 24 : మండలంలోని జవహర్‌నగర్ గ్రామంలో శనివారం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్యా జంపన్న ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు సాదం గట్టయ్యయాదవ్, మాజీ సర్పంచ్ జ్ఞానేందర్, యూత్ నాయకులు రాంప్రసాద్, కిరణ్ ప్రసాద్, హతీష్, సాగర్, వైద్యబృందం పాల్గొన్నారు.

స్వప్న మృతితోనైనా ప్రభుత్వం కండ్లు తెరవాలి

కృష్ణ కాలనీ, మే 24 : నిరుద్యోగ కళాకారిణి నట్టల స్వప్న మృతితోనైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కండ్లు తెరిచి నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తెలంగాణ నిరుద్యోగుల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రమేశ్‌చంద్ర అన్నారు. నృత్య కళాకారునిగా ఉన్న స్వప్నకు ప్రభుత్వం కళాకారులలో ఉద్యోగం కల్పించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఆత్మహత్య చేసుకొని మృతి చెందిందని ఆయన అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జయశంకర్ సెంటర్‌లో స్వప్న చిత్రపటానికి తెలంగాణ నిరుద్యోగ కళాకారులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గడ్డం రమేశ్‌చంద్ర మాట్లాడారు. తన ఆత్మహత్యతోనైనా తెలంగాణలోని నిరుద్యోగ కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలని కోరుకుంటూ ఆత్మహత్యకు పాల్పడిన స్వప్న మరణం తమ నిరుద్యోగ కళాకారులకు తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో నిరుద్యోగుల కళాకారుల సంఘం జిల్లా ఇన్‌చార్జి కొంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్, బానోత్ రాజునాయక్, శాస్త్రాల తిరుపతి, రాజేశ్వరి, మల్లన్న పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

మొగుళ్లపల్లి, మే 24 : మండలంలోని ఇప్పలపల్లి, బంగ్లపల్లి గ్రామాలకు చెందిన గడ్డం కుమార్, అన్నబోయిన హర్షవర్ధన్‌లు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లు గుర్తించారు. శనివారం హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ బాధితులకు అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వెంకటాపురం(నూగూరు), మే 24 : మండలకేంద్రంలో శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్‌రావు శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ బీసీ మర్రిగూడెం గ్రామానికి చెందిన నర్సింహరావు, మండలకేంద్రానికి చెందిన నాగేంద్రప్రసాద్, వాడగూడెంకు చెందిన లక్ష్మీదేవిలకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పాయం రమణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సైయ్యద్ హుస్సేన్, నాయకులు చిడెం శివ, బాలసాని వేణు, పిళ్లారిశెట్టి మురళీ, బాలసాని శ్రీను ఉన్నారు.

పాలిసెట్‌లో కారుణ్య ప్రతిభ

గోవిందరావుపేట, మే 24 : మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన దూడల కారుణ్య పాలిసెట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చింది. స్టేట్ ర్యాంకులో ఎంపీసీలో 284, ఎం బైపీసీలో 230 ర్యాంకు సాధించింది. గత నెలలో 10వ తరగతి ఫలితాల్లో 577మార్కులు సాధించి జిల్లా టాపర్‌గా నిలిచింది. ప్రస్తుతం పాలిసెట్‌లో కూడా ప్రతిభ చాటడంపై కారుణ్యను స్థానిక హెచ్ఎం కాటం మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

సిల్వర్ జూబ్లీ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

సిల్వర్ జూబ్లీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జర్నలిస్టులు

ములుగు, మే 24(నమస్తేతెలంగాణ) : ఈ నెల 31వ తేదీన హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ ఆడిటోరియంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ వేడుకల వాల్‌పోస్టర్లను శనివారం ములుగు జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే(హెచ్ 143) జర్నలిస్టు యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం తమ యూనియన్ పని చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టీయూడబ్ల్యూజే ముఖ్య పాత్ర పోషించిందని, నాటి ఆంధ్ర పాలనలో సీఎంగా కిరణ్‌కుమార్‌రెడ్డిని రాయినిగూడెం రచ్చబండ సభలో కేయూ విద్యార్థులతో కలిసి జై తెలంగాణ నినాదాలు చేసి చెప్పులు విడిచిపెట్టి హెలికాప్టర్ ఎక్కించిన ఘనత ములుగు జర్నలిస్టులదని గుర్తు చేశారు. 31న జరిగే రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో ములుగు జిల్లా నుంచి జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

అనంతరం ములుగు జిల్లా నూతన అడ్‌హక్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా దూడబోయిన రాకేశ్‌యాదవ్, కోశాధికారిగా గాదం దేవేందర్‌యాదవ్, మహిళా విభాగం కోకన్వీనర్‌గా పెండ్యాల ఇందిరాదేవి, కోకన్వీనర్లుగా చుంచు రవి, బోయినపల్లి శ్రీధర్‌రావు, పోలోజు రామ్మూర్తి, మాట్ల సంపత్, తోట అనిల్‌లను ఎన్నుకున్నారు. గోవిందరావుపేట మండల కోకన్వీనర్లుగా వేముల సతీశ్, గుండెబోయిన అనిల్, వెంకటాపూర్ మండల కోకన్వీనర్‌లుగా దేశిని మహేందర్‌గౌడ్, మురళి, ఏటూరునాగారం డివిజన్ కోకన్వీనర్‌గా ఎండీ అబ్జల్‌పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అడ్‌హక్ కార్యవర్గం సిల్వర్ జూబ్లీ వేడుకలతోపాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు లెనిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నర్ర రఘువీర్, గజ్జి రాజేశ్, గున్నాల తిరుమల్‌రెడ్డి, బైకాని వేణు, కోరె అరవింద్, మనోజ్‌కుమార్, పొన్నం స్వామి, ఆవుల వెంకన్న, భిక్షపతి, హరీశ్ గౌడ్, కెత్తె ఆనంద్ పాల్గొన్నారు.

విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి ముంజ మహేశ్

వాజేడు, మే 24 : రానున్న వానాకాలం సీజన్‌లో మండలంలోని ప్రతి ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల దుకాణాల వద్ద రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేశ్ సూచించారు. మండలంలోని పేరూరు రైతువేదిక వద్ద శనివారం మండలంలోని ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాల డీలార్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. షాపుల వద్ద ధరలపట్టిక, స్టాక్‌వివరాల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు దారుడికి రశీదు ఇవ్వాలన్నారు. కాలం చెల్లిన ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అమ్మరాదని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో హరీశ్, డీలర్లు పాల్గొన్నారు.

విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

గణపురం, మే 24 : ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని చెల్పూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కొలువుల అశోక్ అన్నారు. గత ఐదు రోజులపాటు మండలంలోని చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ అసిస్టెంట్ బయాలజీ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణ శనివారం ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధిగా ఆయా పాఠశాలల్లో అమలు చేసి విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేసి జిల్లాను రాష్ట్రంలో ముందంజ లో నిలుపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జీవశాస్త్రం భౌతిక శాస్త్ర రిర్సర్స్ సంకోజు సతీశ్, కుర్రి శ్రీనివాస్, ఈ కుమారస్వామి, మామిడి సురేశ్, భజన్‌నాయక్, అనిల్‌కుమార్, గోనె శ్రీనివాస్, సుమన్, పాఠశాల హెచ్ఎం కోర్సు డైరెక్టర్ అశోక్, బాపురావు, బయాలజీ ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

మొగుళ్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని ఎంఈవో లింగాల కుమారస్వామి అన్నారు. శనివారం మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బెస్ట్ ప్రాక్టీస్ అవార్డు పొందిన ఉపాధ్యాయులు కోటేశ్వర్లు, సునీతా దేవినీ ఎమ్మార్పీలు వ్యవహరించిన వేణుమాధవ్, నాగరాజు, రామకృష్ణ, రాజ్‌కుమార్, స్వామి, రాము, చంద్రయ్యలను సత్కరించారు.

విద్యార్థుల నమోదు పెంపుదలే లక్ష్యం

మహాముత్తారం : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీని కోసం నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని ఎంఈవో మండల రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు సమావేశం రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరుగగా, ముఖ్యఅతిథిగా మండల తహసీల్దార్ దండు శ్రీనివాస్, జిల్లా పరిశీలన అధికారి స్వామి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పుట్ట మధు

కాటారం, మే 24 : కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలలో విధులు నిర్వహిస్తూ వడదెబ్బకు గురై తీవ్ర అస్వస్థతతో ఇంటికి వచ్చి మృతి చెందిన కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు మంతెన శ్రీనివాస్ కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనీ, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు జోడు శ్రీనివాస్, రామిల్ల కిరణ్, కుడుదుల రాజబాపు, నరివేద్ది శ్రీనివాస్, కొండగొర్ల వెంకటస్వామి, జక్కు శ్రవణ్, చిట్యాల సమ్మయ్య, కొండపర్తి రవి, ఇప్ప నాగరాజు, రాజ బాబు, చిట్యాల సమ్మయ్య, వీరారెడ్డి, రాందెడ్డి, రమేశ్, మంథని వాసంతు, సాగర్, సతీశ్, మారపాక బాపు, మహేశ్ పాల్గొన్నారు.

క్రీడా గృహాల్లో ప్రవేశాలకు ఎంపికలు

జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీహెచ్ రఘు

కృష్ణ కాలనీ, మే 24 : తెలంగాణ రాష్ట్ర ప్రాధికార సంస్థ (షాట్స్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా అకాడమీలు, క్రీడా గృహాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందేందుకు అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, సైక్లింగ్, రెజ్లింగ్, హాకీ, హ్యాండ్‌బాల్, వాలీబాల్ క్రీడల్లో జిల్లాలోని బాలబాలికలకు జూన్ 1వ తేదీ నుంచి 13వ తేదీ వరకు క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి చిర్ర రఘు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆసక్తి కలిగిన క్రీడాకారులు సంబంధిత సర్టిఫికెట్లతో ఈ కింద చూపించిన ప్రదేశాల్లో జూన్ 1వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఉదయం 7గంటల లోపు హాజరుకావాలని రఘు సూచించారు. జూన్1వ తేదీన సిద్దిపేటలోని వాలీబాల్ అకాడమీలో, జూన్10, 11 తేదీల్లో హైదరాబాద్‌లోని ఓయూ క్యాంపస్‌లోని సైక్లింగ్ అకాడమీ, సైక్లిన్ వెల్ డ్రోమ్ ఓయూ క్యాంపస్, జూన్10, 11 తేదీల్లో హనుమకొండలోని ప్రాంతీయ క్రీడా వసతి గృహంలో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్ పోటీలు, జూన్10వ తేదీన రాజన్నసిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్లలోని వాలీబాల్ అకాడమీ, మినీ స్టేడియంలో వాలీబాల్, జూన్12న వనపర్తిలోని డాక్టర్ బాలకృష్ణయ్య మినీ స్టేడియంలో హాకీ అకాడమీలో హాకీ పోటీలు, జూన్12న ఖమ్మంలోని డీఎస్ఏలో అథ్లెటిక్స్ అకాడమీ, జూన్12, 13వ తేదీల్లో మహబూబ్‌నగర్‌లోనీ వాలీబాల్ అకాడమీ మెయిన్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల క్రీడాకారులు పైన సూచించిన ప్రదేశాల్లో సూచించిన తేదీల ప్రకారం హాజరుకావాలని రఘు తెలిపారు.

26న జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు..

కృష్ణ కాలనీ : జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీలో గల అంబేద్కర్ క్రీడామైదానంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 26న సబ్ జూనియర్స్ విభాగంలో బాలబాలికలకు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించనున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్స్ విభాగంలో 60మీ, 200మీ, 600మీటర్లలో పరుగు పందెం, టెన్నిస్ బాల్‌త్రో, స్టాండింగ్ బ్రాడ్ జంప్, లాంగ్ జంప్, కిడ్స్ జావేలిన్‌త్రో, షాట్ పుట్ ఎంపికలు ఉంటాయన్నారు. ఈ క్రీడలలో 8, 10, 12 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలు పాల్గొనడానికి అర్హులన్నారు. అర్హత కలిగిన క్రీడాకారులు ఈనెల 26న ఉదయం 6:30 గంటలకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడామైదానానికి జనన ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 95024 01016ను సంప్రదించాలని కోరారు.

భూపాలపల్లి జిల్లాలో మోస్తరు వర్షం

భూపాలపల్లి రూరల్, మే 24 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం ఉదయం 8గంటల వరకు 7.1మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతావరణశాఖ అధికారులు తెలిపారు. జిల్లా పరిధిలోని మహదేవ్‌పూర్ మండలంలో 3.4మి.మీ, పలిమెలలో 5.2మి.మీ, మహాముత్తారంలో 1 మి.మీ, కాటారంలో 6.8 మి.మీ, మల్హార్‌లో 14.8మి.మీ, చిట్యాలలో 9.6 మి.మీ, టేకుమట్లలో 15.4మి.మీ, మొగుళ్లపల్లిలో 8.6మి,మీ, రేగొండలో 10.2మి.మీ, గణపురం లో 1.4మి.మీ, భూపాలపల్లి మండలంలో 1.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు వారు తెలిపారు.

ఏటూరునాగారంలో భారీ వర్షం

ఏటూరునాగారం, మే 24 : మండలంలో శనివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకాల వర్షాలతో వాతావరణం పూర్తిగా చల్లబడ్డది. కొనుగోలు కేంద్రాల్ల